

నేటి నుంచి క్రీడా పోటీలు

జైనూర్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మార్లవాయిలో బుధవారం నుంచి హైమన్ డార్ఫ్ స్మారక క్రీడా పోటీలు ప్రారంభిస్తున్నట్లు డార్ఫ్ యువజన సంఘం అధ్యక్షులు ధర్మేందర్, మధు అన్నారు. స్థానికంగా మంగళవారం వారు మాట్లాడారు. కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఆసక్తి గల క్రీడాకారులు ఎంట్రీ ఫీజు చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. వివరాలకు మాజీ సర్పంచ్ కనక ప్రతిభ, మార్లావాయి సార్‌మేడీ దేవరావ్‌ను సంప్రదించాలని సూచించారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

ఆసిఫాబాద్, జనవరి 7(ఆంధ్రజ్యోతి): నిరుపేద కుటుంబానికి చెందిన చిన్న నాటి స్నేహితుడు మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులకు స్నేహితులు ఆర్థిక సాయం అందించారు. ఆసిఫాబాద్ పట్టణంలోని తారకరామనగర్ కాలనీలో నివసించే మల్లేష్(48) అనారోగ్యంతో గతేడాది నవంబరులో మృతి చెందాడు. మల్లేష్‌కు తల్లి, భార్య, కుమార్తె ఉన్నారు. మల్లేష్ మృతి చెందడంతో అతని కుటుంబ సభ్యుల తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న చిన్న నాటి స్నేహితులు బాధిత కుటుంబ సభ్యులకు రూ.15 వేలు, నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో స్నేహితులు, స్థానికులు ప్రదీప్, రవీందర్, శ్రీధర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త రేషన్ కార్డులకు మోక్షం

- 26 నుంచి అందజేసేందుకు ప్రభుత్వం కసరత్తు
- జిల్లాలో 21వేలకు పైగా దరఖాస్తులు
- ప్రభుత్వ పథకాలు పొందేందుకు తొలగనున్న ఇబ్బందులు



ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకుంటున్న లబ్ధిదారులు(ఫైల్)

రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న మధ్య తరగతి, పేద కుటుంబాలకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. జనవరి 26వ తేదీ నుంచి కొత్త రేషన్‌కార్డులు అందజేస్తామని ముఖ్యమంత్రి ఇటీవల ప్రకటించారు. దీంతో జిల్లాలో 21వేల మందికి కార్డులు అందనున్నాయి.

ఆసిఫాబాద్‌రూరల్, జనవరి 7(ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు రాలేదు. దీంతో పెద్ద సంఖ్యలో పేదలు, మధ్య తరగతి ప్రజలు ఏళ్లుగా రేషన్ కార్డుల కోసం వేచి చూస్తున్నారు. పదేళ్లలో వేల సంఖ్యలో జిల్లాలో రేషన్‌కార్డుల కోసం ప్రజలు దరఖాస్తు చేసుకున్నారు. కానీ ఎలాంటి ఫలితం లేకుండా పోయింది. పేద లకు చౌక ధరలకే సరకులు అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రజాపంపిణీ వ్యవస్థను తీసుకువచ్చింది. రేషను కార్డుదారులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందు తున్నారు.ఇప్పుడు ఇదే అన్ని పథకాలకు ప్రామాణి కంగా మారింది. ప్రజా పంపిణీ బియ్యం అందాలన్నా పింఛను కావాలన్నా రుణమాఫీ జరగాలన్నా రేషన్ కార్డు ఉండాల్సిందే. ప్రభుత్వం అమలు చేసే చాలా పథకాలకు రేషన్‌కార్డుదారులే అర్హులు.

నిత్యావసరాలు సైతం..

గతంలో రేషన్ దుకాణం ద్వారా ప్రభుత్వం బియ్యంతో పాటు ఇతర నిత్యావసర సరకులు సైతం అందించేది. ఇప్పుడు బియ్యంతోనే సరిపెడుతున్నారు. కొత్త ప్రభుత్వం గతంలో మాదిరిగా నిత్యావసర సర కులను కూడా రేషన్ కార్డుదారులను అందించేందుకు కసరత్తు చేస్తుండడం ఊరటనిచ్చే అంశం. కార్డుల్లో కొత్తగా పేర్లను ఏళ్లుగా చేర్చలేదు. కుటుంబంలో సభ్యుల సంఖ్య పెరిగినా కార్డుల్లో పేర్లు లేకపోవడం తో పాతకోటానే అందిస్తున్నారు. దీంతో పేదలు బయటి మా ర్కెట్‌లో అధిక ధరలకు బియ్యం కొను గోలు చేయాల్సి వస్తోంది. రోజు కూలీ పనులకు వెళి తేనే కుటుంబం గడిచే వారికి ఇది భారంగా మారుతుంది. కొత్త కార్డులతో పాటు కొత్తగా సభ్యులను చేర్చాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ కొత్త కార్డుల జారీ నిలిచి పోవడంతో అర్హులు నష్టపోవాల్సి వస్తోంది. కార్డుల్లో కొత్త పేర్ల నమోదుకు అవకాశం కల్పించకపోవడంతో గతం లో కార్డు పొందిన వారిదీ అదే పరిస్థితి. కొత్త రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ ఈనెల 26 నుంచి ప్రారం భించనున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటిం చడంతో దరఖాస్తు దారుల్లో హర్షం వ్యక్తమ వుతోంది.

● ప్రజాపాలన కార్యక్రమంలో..

ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఇందులో రేషన్ కార్డుల కోసం ఏకంగా 21వేలకు పైగా దర ఖాస్తులు సమర్పించారు.ప్రభుత్వ నిర్ణయం అమలు లోకి వస్తే అర్హులందరికీ రేషన్‌కార్డులు అందనున్నాయి. 2014 నుంచి రేషన్ కార్డుల్లో కొత్తగా పేర్ల నమోదుకు సంబంధించిన దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి.

నిధుల మంజూరుకు వినతి



ముఖ్యమంత్రిని సన్మానిస్తున్న నాయకులు

ఆసిఫాబాద్‌రూరల్, జనవరి 7(ఆంధ్రజ్యోతి): కుమరంభీం ఆసిఫాబాద్ జిల్లా అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్‌రావు కోరారు. హైదరాబాద్‌లో మంగళవారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, మాజీ ఎంపీ సోయం బాపురావు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కులతో కలిసి ముఖ్యమంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. జిల్లాలో నెలకొన్న పరిస్థితులను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

వందశాతం ఫలితాలు సాధించాలి



గ్రంథాలయాన్ని పరిశీలిస్తున్న జీఎం శ్రీనివాస్

రెబ్బెన, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): పదో తరగతిలో వందశాతం ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఏరియా జీఎం శ్రీనివాస్ అన్నారు. మంగళవారం గోలేటిలోని సింగరేణి స్కూల్‌ను, అలాగే సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రంథాలయాన్ని జీం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో ఉన్న సివిల్ పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. అలాగే విద్యార్థులకు, యువతకు బాసటగా ఉండేందుకు సింగరేణి యాజమాన్యం ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, సీనియర్ పర్సనల్ అధికారి ప్రశాంత్ పాల్గొన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

ఆసిఫాబాద్ రూరల్, జనవరి 7(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలికల ఆదర్శ క్రీడా పాఠశాల మైదానంలో వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వసతి గృహాల ప్రీ మెట్రిక్, పోస్టు మెట్రిక్ విద్యార్థులకు నిర్వహిస్తున్న క్రీడా పోటీలను మంగళ వారం ఆయన ఆటగాళ్లను పరిచయం చేసుకుని ప్రారంభించారు. విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి పోటీల్లో మెరుగైన ప్రతిభ చాటాలని తెలిపారు. కార్యక్ర మంలో వెనకబడి తరగతుల సంక్షేమ శాఖాధికారి సజీవన్, గిరిజన సంక్షేమ క్రీడల అధికారి మీనారెడ్డి పాల్గొన్నారు.



విద్యాశాఖ అడిషనల్ డైరెక్టర్‌కు సమ్మె విరమణ పత్రాన్ని అందజేస్తున్న ఉద్యోగులు

ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగుల సమ్మె వాయిదా

ఆసిఫాబాద్‌రూరల్, జనవరి 7(ఆంధ్రజ్యోతి): ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంగళవారం ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగ సంఘం నాయకులతో జరిపి చర్చల సఫలం కావడంతో సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు శృతిక తెలిపారు. ఈ మేరకు సమ్మె విరమణ పత్రాన్ని జిల్లా విద్యాశాఖ అడిషనల్ డైరెక్టర్ గామినియల్‌కు మంగళవారం అందజేశారు. ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో తుకారాం, నగేష్, సంతోష్, సందీప్, ఆనంద్, బిందు, అరుణ, నలంద, మీనా, కవిత తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందన

రెబ్బెన, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): జాతీయ స్థాయి సీనియర్ సెపక్ తక్ర క్రీడకు గోలేటి క్రీడాకారులు ఎంపికవడంతో మంగళవారం పలువురు అభినందించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సెపక్‌తక్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 10 నుంచి 14 వరకు హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జాతీయ స్థాయి సీనియర్ సెపక్‌తక్ర పోటీలు నిర్వహిస్తరని చెప్పారు. ఈ పోటీలకు గోలేటి నుంచి పురుషుల జట్టుకు ఆర్ వెంకటేష్, ఆడె రాజేందర్, పులిపాక రాజేశేఖర్, మహిళ జట్టుకు కెస్పార్తి కారుణ్య, ఆర్.విష్ణు ప్రియ ఎంపికైనట్టు ఆయన ప్రకటించారు. ఎంపికైన క్రీడాకారులను ఉమ్మడి ఆదిలాబాద్ ఒలింపిక్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ నారాయణ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర సెపక్ తక్ర సంయుక్త కార్యదర్శి పి శిరిష, తెలంగాణ రాష్ట్ర సెపక్ తక్రా ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ భాస్కర్, ఆర్ రామకృష్ణ, తదితరులు అభినందించారు.

విద్యార్థులకు పండ్ల పంపిణీ

ఆసిఫాబాద్, జనవరి 7(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు ఆదేశాల మేరకు ఎన్‌ఎస్‌యూఐ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు మంగళవారం పండ్ల పంపిణీ చేశారు. పట్టణంలోని ఆదర్శ పాఠశాల, జడ్పీ బాలుర, బాలికల, ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఈ సందర్భంగా పండ్లు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఆసీఫ్ అలీ, మహమ్మద్, జమీర్ అహమద్, బబ్లు, హరీష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం



అవార్డు గ్రహీత శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న మాలి సంఘం నాయకులు

కౌటాల/చింతలమానేపల్లి, జనవరి 7(ఆంధ్రజ్యోతి): ఇటీవల హైదరాబాద్‌లో చింతలమానేపల్లి మండలం డబ్బా గ్రామ పరిధిలోని బారెగూడకు చెందిన గుర్లె శ్రీనివాస్ జ్యోతిబాపూలే జాతీయ అవార్డు అందుకోవడంతో మంగళవారం ఆయ నను మాలి సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. గుర్లె శ్రీనివాస్ శ్రీ శివరామసాయి యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో చేసిన సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా 2025 సంవత్సరానికి గానూ జ్యోతిబాపూలే నేషనల్ అవార్డు అందుకున్నారు. కార్యక్రమంలో నాయకులు వసంత్‌రావు, గంగారాం, శ్రీనివాస్, జ్యోతిరావు, నిహారిక, రమేష్, బాపురావు, రాము, నారాయణ, ముక్తేశ్వర్, పాండురంగ్, సంతోష్, గణపతి, వెంకటి తదితరులు పాల్గొన్నారు.

హమాలీల సమ్మె విరమణ

ఆసిఫాబాద్, జనవరి 7(ఆంధ్రజ్యోతి): సవిల్ సప్లయి హమాలీల సంఘం నాయకులు మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి తో జరిగిన చర్చల్లో రేట్ల జీవో పెంపు విడుదల చేస్తామని హామీ ఇవ్వడంతో మంగళవారం సమ్మె విరమిస్తున్నట్లు సివిల్ సప్లయి హమాలీల సంఘం నాయకులు తెలిపారు. ప్రభుత్వం తమకు న్యాయం చేస్తుందని హర్షం వ్యక్తం చేశారు.

రేపు హ్యాండ్‌బాల్ జట్టు ఎంపిక పోటీలు

ఆసిఫాబాద్‌రూరల్, జనవరి 7(ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిజన ఆదర్శ బాలికల క్రీడా పాఠశాలలో గురువారం ఉమ్మడి జిల్లా జూనియర్ బాలుర హ్యాండ్ బాల్ జట్టు ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గోనే శ్యాంసుందర్‌రావు, ప్రధాన కార్యదర్శి రమేష్‌లు తెలిపారు. క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

గిరిజనులకు దుప్పట్లు పంపిణీ



సిర్పూర్‌లో మాట్లాడుతున్న ఎఫ్‌డీవో సుశాంత్ సుఖ్‌దేవ్

సిర్పూర్(టి), జనవరి 7(ఆంధ్రజ్యోతి): పేద గిరిజన వృద్ధులు, వింతువులు, మహిళలకు అటవీ శాఖ ఆధ్వర్యంలో సిర్పూర్(టి) రేంజ్ పరిధిలోని పూసుగూడ, రావన్‌పల్లి, మేడిపల్లి గ్రామాల్లో దుప్పట్ల పంపిణీ చేపట్టారు. ఎఫ్‌డీవో సుశాంత్ సుఖ్‌దేవ్ మాట్లాడుతూ అడవులతోనే మానవుల మనుగడ ముడిపడి ఉందని చెప్పారు. అడవులకు నిప్పు పెట్టవద్దని, వన్యప్రాణులకు ఎలాంటి హాని తలపెట్టవద్దని సూచించారు. వన్యప్రాణులతో కూడిన అడవులను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని గుర్తు చేశారు. కార్యక్రమంలో రేంజ్ ఆఫీసర్ ఇక్బాల్ హుస్సేన్, సెక్షన్ ఆఫీసర్లు వందన, తిరుపతి, మోహన్‌రావు, మోతిలాల్, సుభాన్‌గౌరి, బీట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

బెజ్జూరు, జనవరి 7(ఆంధ్రజ్యోతి): బెజ్జూరు మండలం చిన్న సిద్దాపూర్ గ్రామంలో మంగళవారం అటవీ రేంజ్ అధికారి ముసావీర్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంఇపణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు చలితో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు దుప్పట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సెక్షన్ అధికారి మల్లికార్జున్, బీట్ అధికారులు మురళీ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పాము హల్‌చల్



పట్టుకున్న పాము

కాగజ్‌నగర్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ ఐసీడీఎస్ కార్యాలయంలో మంగళవారం పాము హల్‌చల్ చేసింది. బాత్‌రూం గదిలోకి నాగుపాము చొరబడి బుసలు కొట్టడంతో సిబ్బంది భయాందోళన చెందారు. పాములు పట్టే సాయికి సమాచారం అందించారు. పామును పట్టుకొని అటవీ ప్రాంతంలో వదిలేశాడు.

బ్లాంకెట్లు అందజేత

కెరమెరి, జనవరి 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఝరి కోలాంగూడ గ్రామంలో కోలాం గిరిజనకులకు ఎస్సై విజయ్‌కుమార్ 80 బ్లాంకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వృద్ధులు, చిన్న పిల్లల కోసం అందజేశామని తెలిపారు.

సర్వే పరిశీలన

కెరమెరి, జనవరి 7(ఆంధ్రజ్యోతి): కెరమెరి మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను మంగళవారం ఎంపీడీవో అంజద్ పాషా పరిశీలించారు. ఆన్‌లైన్‌లో ఏమైనా తప్పులు దొర్లాయా అన్న కోణంలో పరిశీలించారు. ఇందాపూర్, గోయగాం, కెరమెరి, ధనోర, మోడి గ్రామాల్లో సర్వేపై ఆరా తీశారు. ఆయన వెంట కార్యదర్శులు సతీష్, తరుణ్‌గౌడ్, ప్రేంసాగ్ తదితరులు ఉన్నారు.

విద్యుత్ తీగలు అమర్చిన ముగ్గురి రిమాండ్



అధికారుల అదుపులో నిందితులు

బెజ్జూరు, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): బెజ్జూరు మండలం హేటిగూడ గ్రామానికి చెందిన తుమ్మల మహేష్, జక్కం వినోద్‌కుమార్, మడే ప్రభాకర్‌లను వన్యప్రాణుల వేట కోసం విద్యుత్ తీగల అమర్చినందుకు మంగళవారం అరెస్టు చేసిన రిమాం డ్‌కు తరలించామని ఎఫ్‌ఆర్వో ముసావీర్ తెలిపారు. హేటిగూడ గ్రామ సమీపంలోనే అటవీ ప్రాంతంలో వన్యప్రా ణులను వేటాడేందుకు విద్యుత్ తీగలు అమర్చడంతో సమాచారం వచ్చిందన్నారు. దీంతో తనిఖీ చేపట్టగా వేటకు సంబంధించిన సామాగ్రి, విద్యుత్ తీగలు లభ్యం కావడంతో విచారణ జరిపి వారిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య అందిస్తాం

వాంకిడి, జనవరి 7(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ధ్యేయమని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నటరాజ్ అన్నారు. వాంకిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల హైబిజ్ టీ ఎడ్యుకేషనల్ ఎక్సలెన్సీ పురస్కారానికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్‌లోని నోవొటెల్ కన్వెన్షన్‌లో పురస్కారాన్ని అందుకున్నట్లు ఆయన తెలిపారు.

అంగన్‌వాడీ భవనం పనులకు శంకుస్థాపన

ఆసిఫాబాద్‌రూరల్, జనవరి 7(ఆంధ్రజ్యోతి): కోసార గ్రామ పంచాయతీలో అంగన్‌వాడీ భవనం పనులకు మంగళవారం పీఏసీఎస్ చైర్మన్ అలీబీన్ అహ్మద్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పున్నందాస్, లక్ష్మణ్, దస్రు, గ్రామస్థులు గణేశ్, ప్రకాష్, నాందేవ్, బాబాజీ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

కుటుంబాల పోషణకు అవస్థలు



జీతాలు చెల్లించాలని సమ్మె చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు

కాగజ్‌నగర్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): నాలుగు నెలలు వేతనాలు రాకపోవడంతో కుటుంబాల పోషణకు అవస్థలు పడుతున్నామని మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల అన్నారు. కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు చెల్లించాలని మంగళవారం కాంట్రాక్టు కార్మికులు మున్సిపల్ కార్యాలయం ఎదుట సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా పలువురు కాంట్రాక్టు కార్మికులు మాట్లాడుతూ తమకు నాలుగు నెలల నుంచి వేతనాలు రావడం లేదని చెప్పారు. తమకు కుటుంబ పోషణ కష్టంగా ఉందని తమకు జీతాల సమస్యను పరిష్కరించాలని కోరారు. మున్సిపల్ కార్యాలయ సిబ్బంది విధుల్లోకి పోయేందుకు ప్రయత్నింగా కాంట్రాక్టు కార్మికులు అడ్డుకున్నారు. మున్సిపల్ కమిషనర్ అంజయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ దస్తగిర్ కార్యాలయానికి చేరుకొని పరిస్థితిపై సమీక్షించారు. సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమ్మెలో మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు. సమ్మెకు రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు జయదేవ్, ట్రేడ్ యూనియన్ నాయకుడు అంబాల ఓదెలు మద్దతు పలికారు.

మూడు రోజుల్లో ధాన్యం తరలించాలి



కొనుగోలు కేంద్రంలో వివరాలు తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్ డేవిడ్

దహెగాం, జనవరి 7(ఆంధ్రజ్యోతి): కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం నిల్వలు మూడు రోజుల్లోగా తరలించాలని అదనపు కలెక్టర్ డేవిడ్ అన్నారు. మండలంలోని అయినం, లగ్గాం, దహెగాంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం సందర్శించి వరి ధాన్యం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని తక్షణమే పంపించాలన్నారు. మరో మూడు రోజులలో కొనుగోలు కేంద్రాలు మూసి వేయనున్నామని చెప్పారు. రైతులు తమ వద్ద ఉన్న ధాన్యాన్ని విక్ర యించి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయన వెంట డీసీఓ బిక్కు నాయక్, డీటీ శ్రీనివాస్, ఏఈవో వంశీ, పీఏసీఎస్ కార్యదర్శి నారాయణ, ఇన్‌చార్జి జీవన్‌చారి, నర్సింహ గౌడ్, శివకుమార్ తదితరులు ఉన్నారు.

సిర్పూర్(టి), జనవరి 7(ఆంధ్రజ్యోతి): మండలంలో ధాన్యం కొనుగోళ్లను రెండు రోజుల్లో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ డేవిడ్ అన్నారు. మంగళవారం మండలంలోని లోనవెల్లి దుబ్బగూడలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు సేకరించిన ధాన్యం, రికార్డులను పరిశీలించి సూచనలు చేశారు. ఆయన వెంట డీసీవో శ్రీనివాస్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ రాజ్‌కుమార్, ఏపీఎం దుర్గయ్య, సీసీ రాజేష్ ఉన్నారు.

క్రైం కార్నర్

హోటళ్లలో విజిలెన్స్ తనిఖీలు

లక్షెట్టిపేట, జనవరి,7 (ఆంధ్రజ్యోతి): లక్షెట్టిపేట పట్టణంలోని పలు హోటళ్లపై మంగళవారం విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహిం చారు. నిబంధనలకు విరుద్ధంగా గృహాలకు ఉపయోగించే సుమారు 12గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకుని తదుపరి చర్యల నిమిత్తం సివిల్ సప్లయి డీటీ అంజయ్యకు అప్పగించారు. ఆయన స్థానిక జానకి రామ గ్యాస్ ఏజన్సీ గోదాంలో సిలిండర్లను భద్రప రిచారు. దాడిలో కరీంనగర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐలు వరుస్‌ప్రసాద్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

వన్యప్రాణుల వేటగాళ్లపై కేసు నమోదు


అటవీ అధికారులు పట్టుకున్న వేటగాళ్లు

హాజీపూర్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): వన్యప్రాణులను వేటాడే ముఠాను ఫారెస్టు అధికారులు పట్టుకున్నారు. ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ అత్తె సుభాష్ తెలిపిన వివరాల ప్రకారం టీకనపల్లి, బుద్ధిపల్లికి చెం దిన సాగర్, ప్రశాంత్, జాడి రాజలింగు, వినోద్, రాములు దండేపల్లిలో వైర్ కొనుగోలు చేశారని తెలిపారు. వైరుతో టీకనపల్లిలో జాడి రాజ లింగు పత్తి చేనులో ఉన్న కరెంటు వైరు నుంచి సమీప అడవికి వన్యప్రాణుల వేట కోసం బైండింగ్ వైరును వేశారు. ఈ నెల 3న గమనించిన ఫారెస్టు సిబ్బంది విచారణ చేపట్టి మంగళవారం వారిని అదుపులోకి తీసుకోగా నేరాన్ని ఒప్పుకున్నట్లు తెలిపారు. వారి పై వైల్డ్‌లైఫ్ ప్రొటెక్షన్ 1972 ప్రకారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కాగా, మూడు రోజుల క్రితమే వేటగాళ్లను అదుపులోకి తీసుకుని బేరసారాలు చేసిన విషయం బయటకు పొక్కడంతో అధి కారులు అరెస్టు చూపించారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

క్షుద్రపూజల కలకలం

బెల్లంపల్లి, జనవరి 7 (ఆంధ్రజ్యోతి) : కన్నాల బస్తీకి చెందిన మారుపాక శ్రీనివాస్ ఇంటి ముందు గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్ర పూజలు చేశారు. మంగళవారం ఉదయం ఇంటి బయటకు రాగా ఇంటిముందు ముగ్గులతో క్షుద్రపూజలు చేసిన ఆనవాల్లు ఉన్నాయని తెలిపారు. దీంతో భయాందోళనలకు గురయ్యామన్నారు. తామంటే గిట్టనివాళ్ల క్షుద్ర పూజలు చేశారని తెలిపాడు.

వాహనాలను అడ్డుకున్న స్థానికులు

కాసిపేట, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): రొట్టెపల్లి అటవీ శివారు ప్రాం తం నుంచి అక్రమంగా మొరం తరలిస్తున్న ట్రాక్టర్లు, ఎక్స్‌కావేటర్‌లను మంగళవారం స్థానికులు అడ్డుకున్నారు. రోడ్డు పనులు చేస్తున్న గుత్తే దారులు మూడు రోజులుగా రొట్టెపల్లి అటవీ శివారు ప్రాంతం నుంచి మొరం తరలిస్తున్నారు. అనుమతులు లేకుండా ఎందుకు తరలిస్తు న్నారని ప్రశ్నించారు. ఉన్నతాధికారులు వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు. పెంద్రం హన్మంతు, రాందాస్, శ్రీను, రాజు ఉన్నారు.

అనారోగ్యంతో అంగన్‌వాడీ టీచర్ మృతి

వేమనపల్లి, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): జిల్లెడ గ్రామానికి చెందిన చీర్ల శశిరేఖ (58) అనే అంగన్‌వాడీ టీచర్ సోమవారం సాయంత్రం అనారోగ్యంతో మృతిచెందింది. శశిరేఖ మూడు రోజులుగా అనారోగ్యం తో బాధపడుతుండగా కుటుంబీకులు మంచిర్యాలలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి, అనంతరం హైద్రాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలిం చారు. అక్కడి వైద్యులు బ్రెయిన్ స్ట్రోక్‌గా గుర్తించి ఆపరేషన్ చేశారు. అయినప్పటికి సోమవారం సాయంత్రం మృతిచెందింది. మృతురాలు లింగాల గ్రామంలో అంగన్‌వాడీ టీచర్‌గా విధులు నిర్వహిస్తుంది. మృతురాలుకు భర్త, కొడుకు, కూతురు ఉన్నారు.

పామును స్వాధీనం చేసుకున్న అధికారులు

చెన్నూరు, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): అటవీ శాఖ అధికారులు రెండు తలల పామును స్వాధీనం చేసుకున్నారు. మహారాష్ట్ర నుంచి పామును తీసుకువస్తున్నారనే సమాచారం మేరకు మండలంలోని చింతపల్లి గ్రామ సమీపంలో దాడి చేసి పట్టుకున్నట్లు తెలిసింది. పామును తీసుకువస్తున్న కోటపల్లి మండలానికి చెందిన వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నట్లు సమాచారం.

నేరాల నియంత్రణకే కార్డన్‌సెర్చ్

మందమర్రిటౌన్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి) : నేరాల నియంత్రణకే కార్డన్‌సెర్చ్ నిర్వహిస్తున్నామని సీఐ శశిధర్‌రెడ్డి తెలిపారు. మంగళ వారం అంగడిబజార్ ఏరియాలో కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ వాహనాలకు నెంబరు ప్లేట్లు, ధ్రువీకరణ పత్రాలు లేకుండా నడపడం సరికాదన్నారు. గంజాయి, మత్తు పదార్థాలు విక్ర యించినా, రవాణా చేసినా కఠినచర్యలు ఉంటాయన్నారు. సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. తనిఖీల్లో 10 లీటర్ల గుడుంబా పట్టుకున్నారు. ఎస్ఐ రాజశేఖర్, పోలీసులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కోల్‌సిటీ, జనవరి 7(ఆంధ్రజ్యోతి): గోదావరిఖని ప్రభుత్వ జూని యర్ కళాశాల వద్ద గత నెల 31న కత్తిపోట్లకు గురైన నంది శ్రీని వాస్(37) చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. మంచి ర్యాల జిల్లా భీమారం మండల కేంద్రానికి చెందిన గొల్ల శ్రావణ్ గోదా వరిఖని వినోభానగర్‌కు చెందిన పూజను ప్రేమ వివాహం చేసుకొ న్నాడు. గొల్ల శ్రావణ్‌కు వివాహేతర సంబంధం కారణంగా భార్య భర్తల మధ్య గొడవలు జరిగాయి. పూజను శ్రావణ్ వేధిస్తుండడంతో ఆమె మేనమామ నంది శ్రీనివాస్ జోక్యం చేసుకుని శ్రావణ్‌ను పలు మార్లు మందలించాడు. పూజను పుట్టింటికి తీసుకువచ్చారు. భార్యను శ్రీనివాసే దూరం చేస్తున్నాడని శ్రావణ్ హత్యకు పాల్పడ్డాడు. శ్రావణ్ తో పాటు అతని తల్లిదండ్రులు గొల్ల నరేందర్, పద్మ, బంధువులు వేద వరలక్ష్మి, పర్శ స్వప్న, పర్శ బతు కమ్మలు నిందితులుగా ఉన్నారు.

అక్రమంగా తరలిస్తున్న కలప పట్టివేత

జన్నారం, జనవరి 7 (ఆంధ్రజ్యోతి) :కవ్వాల టైగర్ జోన్ జన్నారం డివిజన్‌లోని ఇందన్‌పల్లి రేంజ్ పరిధిలోని మల్లాపూర్ వాగు నుంచి అక్రమంగా తరలిస్తున్న కలపను సోమవారం రాత్రి అటవీ శాఖ సిబ్బంది పట్టుకున్నారు. ఇస్లాంపూర్ గ్రామానికి చెందిన ముక్కినేని రాజు ఇస్లాంపూర్ నుంచి ద్విచక్ర వాహనంపై రెండు కలప దుంగలను తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఎఫ్ఆర్‌వో శ్రీనివాస్ తెలి పారు. పట్టుకున్న కలప విలువ రూ. 29,134 ఉంటుందని తెలిపారు.

చోరీ కేసులో నిందితుడికి ఆరు నెలల జైలు శిక్ష

గర్మిళ్ల, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల ఐబీ చౌరస్తాలోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు సిబ్బందిని తప్పుదోవ పట్టించి రూ.50 వేల నగదు ఎత్తుకెళ్లిన వ్యక్తికి ఆరు నెలల జైలు శిక్ష విధిస్తూ మంగళవారం మంచిర్యాల జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్, జూనియర్ సివిల్ జడ్జి నిరోష తీర్పునిచ్చినట్లు పట్టణ సీఐ ప్రమోద్‌రావు మంగళవారం తెలి పారు. బ్యాంకులో 2024 ఆగస్టు 12న క్యాష్ కౌంటింగ్, ప్రింటర్ రిపేరు చేసేందుకు వచ్చానని, తన పేరు రోహిత్ అని బ్యాంకు సిబ్బందిని నమ్మించాడు. సిబ్బంది వద్ద నుంచి రూ. 50 వేల బెండల్ ఒకటి తీసుకుని కౌంటింగ్ మిషన్ రిపేరు చేస్తున్నట్లు నటించాడు. సిబ్బంది కళ్లు గప్పి రూ. 50 వేల నగదుతో బ్యాంకు నుంచి పారిపోయాడు. బ్యాంకు మేనేజర్ చిద్రాల సందీప్ ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ సనత్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సీసీ కెమెరాల ఆధారంగా హైద్రాబా ద్‌కు చెందిన రోహిత్ బాబ్లాల్‌ఖాలేను నిందితుడిగా గుర్తించి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఆధారాలతో కోర్టులో ప్రవేశపెట్టగా నేరం రుజువు కావడంతో శిక్ష విధిస్తూ తీర్పునిచ్చినట్లు తెలిపారు.

పండుగ పూటా పస్తులేనా..?

● నాలుగు నెలలుగా అందని వేతనాలు ● ఇబ్బందుల్లో ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, మున్సిపాలిటీ కాంట్రాక్టు కార్మికులు


సమ్మె చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు

కాగజ్‌నగర్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ మున్సిపాలిటీలోని కాంట్రాక్టు పారిశుధ్య కార్మికులకు నాలుగు నెలలుగా వేతనాలు అందలేదు. సెప్టెంబరు, అక్టో బరు, నవంబరు, డిసెంబరు నెలలకు సంబంధించిన వేతనాలు మున్సిపల్ అధికా రులు ఇంత వరకు చెల్లించలేదు. దీంతో వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సమ్మె చేపట్టారు. మున్సిపాలిటీలో పని చేస్తున్న 145 మంది కాంట్రాక్టు పారిశుధ్య కార్మికులు, వాటర్ సప్లయి విభాగంలో 35 మంది, ఎన్ఎంఆర్ 8 మంది విధులు నిర్వహిస్తున్నారు. వీరికి నెలకు రూ.16,600 చెల్లిస్తున్నారు. ఇందు లో ఈఎస్ఐ, పీఎఫ్ పోనూ రూ.14,600 అందుతోంది. నాలుగు నెలలుగా జీతాలు రాక పోవడంతో కాంట్రాక్టు కార్మికులు ఇబ్బంది పడుతున్నారు. మరో వారం రోజుల్లో సంక్రాంతి పండుగ వస్తున్నందున కనీసం పిండి వంటకాలు చేసుకునేందుకు కూడా డబ్బులు లేని పరిస్థితి వచ్చిందని కాంట్రాక్టు కార్మికులు వాపోతున్నారు.

పీఎఫ్ బకాయిలు సైతం..

కాగజ్‌నగర్ మున్సిపాల్టీలో కాంట్రాక్టు కార్మికులకు నెల నెలా జీతాల్లో కోత విధి స్తున్న పీఎఫ్ బకాయిలు సైతం పేరుకుపోతున్నాయి. నాలుగు నెలల క్రితం రీజినల్ డైరెక్టర్ మసూద్ విచారణ జరుపగా కోటి రూపాయల మేర ఉన్నట్లు తేల్చారు. పీఎఫ్ డబ్బులు చెల్లించకపోవడంతో తమ భవిష్య నిధి లేకుంటే తమ పరిస్థితి ఏంటని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. కాగా మున్సిపల్ ఆర్థిక పరిస్థితి ఆశించిన మేర లేక పోవడంతో కేవలం జీతాల చెల్లింపులే చేయలేని దుస్థితి నెలకొంది. పీఎఫ్ విష యంలో కూడా ప్రత్యేక నిధులు కేటాయించాలని మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో ఉన్నతాధికారులకు లిఖిత పూర్వకంగా ప్రతిపాదన అందించారు. నిధులు రాక పోవ డంతో నిలిచిపోయాయని చెబుతున్నారు.

వేతనాలు లేక ఇబ్బందులు..:



నాలుగు నెల లుగా జీతాలు లేక ఇబ్బందులు పడు తున్నాం. కుటుంబ పోషణ కూడా కష్టంగా మారింది. అధికారులు స్పందించి తమ జీతాల సమస్యను వెంటనే పరిష్కరించాలి. అలాగే పీఎఫ్ సమస్య కూడా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి.

సంజీవ్, కాట్రాక్టు కార్మికుడు

వేతనాలు చెల్లింపునకు కృషి..



కాంట్రాక్టు కార్మికుల వేతనాలు చెల్లించేం దుకు కృషి చేస్తున్నాం. త్వరలోనే పెండింగ్ లేకుండా జీతాలు ఇచ్చే ట్లు తగిన చర్యలు తీసుకుంటు న్నాం. పీఎఫ్ సమస్యపై కూడా ఉన్నతాధికా రులకు వివరాలు పంపించటం జరి గింది. పీఎఫ్ సమస్య కూడా పరిష్క రించేందుకు కృషి చేస్తాం.

అంజయ్య, మున్సిపల్ కమిషనర్, కాగజ్‌నగర్

లక్షెట్టిపేట, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న తాత్కాలిక ఉద్యోగులకు జీతాలు రాక నాలుగు నెలలు దాటింది. దసరా కు ముందు జూలైలో పెండింగ్ వేతనాలు చెల్లించి, ఆగస్టు నెలలో పండుగల నిమి త్తం రూ.5వేలు కాంట్రాక్టర్ ఖాతాలో వేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు జీతా లు లేకపోవడంతో ఉద్యోగులు తమ కుటుంబాలను వెళ్లదీసుకోవడం కష్టంగా మారింది. తాత్కాలిక ఉద్యోగులు అటు కాంట్రాక్టర్‌ను గట్టిగా అడగలేక ఇటు కుటుం బ పోషణ కోసం అప్పులు చేస్తున్నారు. మంచిర్యాల జిల్లాలో లక్షెట్టిపేట, చెన్నూర్ ఆసుపత్రులు మినహా మిగతా చోట్ల సరైన సమయానికి వేతనాలు తాత్కాలిక ఉద్యోగులకు సదరు కాంట్రాక్టర్ అందజేస్తున్నట్లు సమాచారం. ఈ విషయం అధికారులకు తెలిపినా సదరు కాంట్రాక్టర్ ఉద్యోగులకు వేతనాలు చెల్లించడంలో జాప్యం వహిస్తున్నట్లు తెలుస్తోంది.

ఏజెన్సీలు ఇవ్వాల్సిందే...

ఏజెన్సీల ద్వారా నియామకమైన ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వం నుంచి ఏజన్సీకి వేతనాలు రాకున్నా మూడు నెలలు గడిస్తే ఏజెన్సీ ఉద్యోగులకు వేతనాలు చెల్లించాల్సి ఉంటుంది. ఇది ప్రభుత్వంలో కాంట్రాక్టర్ చేసుకునే అగ్రిమెంట్. ఇక్కడి ఆసుపత్రిలో మాత్రం ఉద్యోగులు పనిలో చేరిన నాటి నుంచి ఇప్పటి వరకు నెల నెలా వేతనం ఏరోజు రాలేదనే ఆరోపణలు ఉన్నాయి. ఈ యేడు దసరా పండగ సందర్భంగా జూలై వరకు వేతనాల్లో జాప్యం జరగడంతో కాంట్రాక్టర్ కొంత డబ్బును పండుగ అవసరాల కోసం జూలైలో అందజేయడంతోపాటు ఆగస్టు వేతనం కూడా ముందస్తుగా 15రోజుల వేతనాలు కార్మికులకు అందజేశాడు.

వేతనంలో కోతలు

ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఏజన్సీల ద్వారా నియామకమయ్యే ఔట్ సోర్సింగ్, సానిటేషన్ ఉద్యోగులకు నెలకు రూ.15,600 చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కానీ ఏజెన్సీ మాత్రం పీఎఫ్, ఈఎస్ఐతో పాటు ఇతర కటింగ్స్ పేరిట నెలకు రూ.11వేలు మాత్రమే ఖాతాలో జమ చేస్తోంది. నెలకు సుమారు రూ.4,600 వరకు ఉద్యోగుల నుంచి కోత పెడుతోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఉద్యోగులకు నెల నెల వేతనాలు పూర్తి స్థాయిలో అందించాలని కోరుతున్నారు.

వేతనాలు పెండింగ్‌లో ఉన్న మాట వాస్తవమే..



నాలుగు నెలలకు పైగా ఆసుపత్రిలో పనిచేసే ఔట్‌సోర్సింగ్, శానిటేషన్ తాత్కాలిక ఉద్యోగుల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ విషయం కాంట్రాక్టర్‌తో దృష్టికి తీసుకుపోగా జనవరి మొదటి వారంలో చెల్లిస్తానని చెప్పారు. అయిన చెల్లించలేదు. వేతనాలు చెల్లించకుంటే సదరు కాంట్రాక్టర్‌కు నోటీస్ జారీ చేస్తాం.

డాక్టర్ ఎం.కోటేశ్వర్. టీవీవిపి. డీసీహెచ్ఎస్. మంచిర్యాల

పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలి

మంచిర్యాల కలెక్టరేట్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని ప్రీ మెట్రిక్, హాస్టళ్లలో విధులు నిర్వహిస్తున్న వాచ్‌మన్, కుక్, కామాటి, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల 7 నెలల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని ఐఎఫ్‌టీ యూ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానందం డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మార్క్స్‌భవన్‌లో ఆయన మాట్లాడుతూ 7 నెలలుగా వేతనాలు రాకపోవడంతో వర్కర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, అప్పులు చేయాల్సి వస్తుందన్నారు. వెంటనే పెండింగ్ వేతనాలను విడుదల చేయడంతో పాటు నెలకు సక్రమంగా వేతనాలు చెల్లించాలని, కనీస వేతనం అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్‌చేశారు. నాయకులు వెంకటేష్, విజయ్, శ్రీనివాస్, రామన్న, సునీత, లత, రాజేశ్వరి, తిరుమల, భాగ్య, జ్యోతి, అమృత, శారద తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య

బెజ్జూరు, జనవరి 7(ఆంధ్రజ్యోతి): బె జ్జూరు మండలం అందుగులగూడ గ్రామా నికి చెందిన కొర్తె ప్రకాష్(32) అనే యువ కుడు సోమవారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రకాష్‌కు 13 ఏళ్ల క్రితం గబ్బాయి గ్రామానికి చెందిన యువతితో వివాహం జరిగింది. ఇటీవల కాలంలో దంపతులు మధ్య మనస్పర్థలు చోటు చేసుకున్నాయి. దీంతో ప్రకాష్ మన స్తాపం చెంది సోమవారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు ప్రకాష్ సోదరుడు సోమయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు భార్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై ప్రవీణ్‌కు మార్ తెలిపారు.

రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి



మాట్లాడుతున్న ఎంవీఐ విక్రం

కౌటాల , జనవరి 7(ఆంధ్రజ్యోతి): వాహనదారులు రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని ఎంవీఐ విక్రం అన్నారు. స్థానిక జూనియర్ కళాశాలలో మంగళవారం రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదా రుల తప్పని సరిగా హెల్మెట్ ధరించాలన్నారు. కార్ డ్రైవ ర్లు సీట్ బెల్టు పెట్టుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ఓవర్ టేక్ చేయడం మితిమీరిన వేగంతో నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని తెలి పారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాలకిషన్, కాని స్టేబుల్ రవి పాల్గొన్నారు.

జైనూర్, జనవరి7(ఆంధ్రజ్యోతి): వాహదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని జైనూర్ సీఐ రమేశ్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం డ్రైవర్లకు సీఐ రమేశ్, ఎస్ఐ సాగర్‌తో కలిసి అవగాహన సదస్సు నిర్వహించారు.

సిర్పూర్(టి), జనవరి 7(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం సిర్పూ ర్(టి) పోలీసులు విద్యార్థులకు రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా అవగాహన కల్పించారు. ఇన్సూరెన్స్ డ్రైవింగ్ లైసెన్సులపై అవగాహన కల్పించారు.

బొగ్గు ఉత్పత్తి లక్ష్యం చేరుకోవాలి


అధికారులతో మాట్లాడుతున్న డైరెక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డి

శ్రీరాంపూర్, జనవరి 7(ఆంధ్రజ్యోతి): బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రయత్నించాలని డైరెక్టర్(ప్రాజెక్ట్స్, ప్లానింగ్) జి వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. శ్రీరాంపూర్ ఓసీపీని మంగళవారం ఆయన శ్రీరాంపూర్ ఏరియా జీఎం ఎల్‌వీ సూర్యనారాయణతో కలిసి పరిశీలిం చారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశిత ఉత్పత్తిపై అధికారులు, ఉద్యోగులు అవగాహన కలిగి ఉండాలన్నారు. జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలో సాధించాల్సిన ఉత్పత్తిని రోజువారీగా నిర్దేశించుకొని ముందుకు సాగాలని ఆదేశించారు. రక్షణను తప్పనిసరిగా పాటించా లన్నారు. గని ప్లాన్‌ను పరిశీలించారు. క్వారీలో ఉన్న కోల్ బెంచ్‌లు, ఆఫ్ లోడింగ్ ప్రదేశాలని తనిఖీ చేసి ఉత్పత్తి పెంపుదలకు తగిన సూచనలు ఇచ్చారు. అనంతరం ఓబీని వెలికితీసే కంపెనీలైన జీవీఆర్, సీఆర్ఆర్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. ఈ ఆర్థిక సంవత్సరంలో తొలగించాల్సిన ఓబీని తప్పక సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఓసీపీ పీవో టి. శ్రీనివాస్, ఇందారం ఓసీపీ పీవో ఏవీ రెడ్డి, మేనేజర్ బ్రహ్మాజీ, ప్రాజెక్ట్ ఇంజనీర్ నాగరాజు, సర్వే అధికారి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

జైపూర్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): నిర్దేశిత బొగ్గు లక్ష్య సాధనకు జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలు అత్యంత కీలకమైనవని తగిన ప్రణాళికతో ముందుకు వెళ్లాలని డైరెక్టర్ ప్రాజెక్టు అండ్ ప్లానింగ్ అధికారి వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. శ్రీరాంపూర్ ఏరియాలోని ఇందారం ఓసీపీని మంగళవారం జీఎం సూర్యనారాయణతో కలిసి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలపై అధికారులు, సిబ్బందికి మార్గనిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఇందారం ఓసీపీ ప్రాజెక్టు అధికారి ఏవీ రెడ్డి, ప్రాజెక్టు ఇంజనీర్ రామ కృష్ణారావు, సేఫ్టీ అధికారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

జీఎం కార్యాలయ పిట్ కమిటీ ఎన్నిక

శ్రీరాంపూర్, జనవరి 7(ఆంధ్రజ్యోతి): ఏఐటీయూసీ జీఎం కార్యాలయ పిట్ కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి ముష్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీసైదా సమక్షంలో పిట్ కార్యదర్శిగా బొడ్డు సందీప్ కుమార్, సహాయ కార్యదర్శి మెరుగు సంధ్య, చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా చింతకింది సురేష్, ఆర్గనై జింగ్ కార్యదర్శులుగా ఆడే మధు, సంకోజి రామకృష్ణ, అమరగొండ మహేష్, గుత్తిన సాయి రాజేశ్, అర్క గోపాల్, పూజితలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జీఎం కార్యాల యంలోని ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీఎం చర్చల ప్రతినిధులు బద్రి బుచ్చయ్య, గొల్లపల్లి రామచందర్, నాయకులు గండి సతీష్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులు అప్రమత్తంగా ఉండాలి

మందమర్రి టౌన్, జనవరి 7(ఆంధ్రజ్యోతి): చైనాలో హెచ్ఎంపీ అనే మరో వైరస్ పుట్టిందని, దీనిపై కార్మికులు, వారి కుటుంబ సభ్యులు జాగ్రత్తగా ఉండాలని సీఎండీ బల రాం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వైరస్ పట్ల భయపడవద్దని, ఇది సాధా రణ ఫ్లూ లాంటిదేనని పేర్కొన్నారు. ఇది సోకిన వారికి జలుబు లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. అధికంగా నీరు, పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు.

ఓపెన్‌కాస్టులను రద్దు చేయాలి

బెల్లంపల్లి, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): బెల్లంపల్లి శాంతిఖని, శ్రావణ్‌పల్లి ఓపెన్ కాస్టులను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలనిసింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు మణిరాంసింగ్, చాం ద్‌పాషా, అంబాల మహేందర్ అన్నారు. బెల్లంపల్లిలోని ఎస్‌జీకేఎస్ కార్యాలయం ఆవరణలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఓపెన్‌కా స్టులను రద్దు చేసి భూగర్భ గనులను ప్రారంభించి నిరుద్యోగులకు ఉపాధి అవకా శాలను కల్పించాలన్నారు. ఓపెన్‌కాస్టులకు వ్యతిరేకంగా ఈ నెల 12న పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో రౌండ్ టేబుల్ సమా వేశం నిర్వహించనున్నామని, నాయకులు, కార్మికులు హాజరు కావాలని కోరారు.

వణికిస్తున్న చలి

ఆసిఫాబాద్, జనవరి 7(ఆంధ్రజ్యోతి): కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఉష్ణోగ్ర తలు పడిపోతుండడంతో చలి తీవ్రతకు ప్రజలు వణికిపోతున్నారు. తిర్యాణి మం డలంలోని గిన్నెధరిలో మంగళవారం 9.6 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రత నమోదు అ యింది. సిర్పూర్(యూ)లో 9.7, కెరమె రి లో 11.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

రికార్డుల పరిశీలన

కౌటాల, జనవరి 7(ఆంధ్రజ్యోతి): మం డల కేంద్రంలోని ఎంపీడీవో కార్యా ల యాన్ని జడ్పీ సీఈవో లక్ష్మీనారాయణ మం గళవారం సందర్శించి కార్యాలయ ఆవర ణతో పాటు రికార్డులను పరిశీలించారు. అనంతరం పలు విషయాలపై ఎంపీడీవో తోపాటు కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఆయన వెంట ఎంపీడీవో ప్రసాద్, కార్యదర్శులు ఉన్నారు.

ఘనంగా లక్ష్మీదేవర బోనాలు

దహెగాం, జనవరి 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని చౌక గ్రామంలో లక్ష్మీదేవర బోనాల పండగను ఆదివాసీ కోలావార్ సం ఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలు వండి లక్ష్మీదేవర ఆలయంలో సమర్పించి ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. మాజీ ఎమె ల్యే పాల్వాయి రాజ్యలక్ష్మి లక్ష్మీదేవర ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వన్యప్రాణులకు హాని కలిగించొద్దు

సిర్పూర్(టి), జనవరి 7(ఆంధ్రజ్యోతి): వన్యప్రాణులకు ప్రజలు హాని కలిగించొ ద్దని ఎఫ్ఆర్వో ఎక్బాల్ హుస్సేన్ అన్నారు. మండలంలోని పూసిగూడలో అటవీ శాఖ అధికారుల ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవుల రక్షణ అందరి బాధ్యత అన్నారు. అనంతరం పేద గిరిజనులకు దుప్పట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎఫ్ఎస్‌వో తిరుపతి, మోహ న్‌రావు, వందన, మహ్మద్‌గౌరి, ఎఫ్‌బీఓలు వరుణ్‌రెడ్డి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

ఆసిఫాబాద్, జనవరి 7(ఆంధ్రజ్యోతి): విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. స్థానికంగా ఆమె నివాసంలో మంగవారం టీయూటీఎఫ్ క్యాలెండర్‌ను సంఘ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సదాశివ్, నాయకులు ప్రకాష్, ధన్‌రాజ్, జలపత్‌రావు, శంకర్‌రావు, రమేష్, హన్మంతు, రామకృష్ణ, సుభాష్, కృష్ణమూర్తి, విద్యాసాగర్, నగేష్, రాజన్న, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తలకు డయల్100 పై అవగాహన

పెంచికలపేట, జనవరి 7(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డయల్ 100 సేవలపై మంగళవారం ఆశా కార్యకర్తలకు ఎస్సై కొమురయ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఏ ప్రాంతంలోనైనా ఆపదలో ఉన్నప్పుడు 100కు కాల్ చేస్తే సమీప పోలీసు స్టేషన్‌లో బ్లూకోల్ట్స్ సిబ్బంది అక్కడికి చేరుకుంటామని చెప్పారు. ఆశా కార్యకర్తలు తాము పని చేసే గ్రామాల్లోని ప్రజలకు డయల్ 100పై అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సమస్యలు పరిష్కరించాలి

శ్రీరాంపూర్, జనవరి 7(ఆంధ్రజ్యోతి): శ్రీరాంపూర్ సీహెచ్‌పీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శులు కంది కట్ల వీరభద్రయ్య, ముష్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీసైదా అన్నారు. మంగళవారం వారు సీహెచ్‌పీలో కార్మికులను కలిసి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం డీజీఎంకు వినతిపత్రం అందించారు.

సొంతింటి పథకం అమలు చేసే వరకు పోరు


నినాదాలు చేస్తున్న నాయకులు, కార్మికులు

శ్రీరాంపూర్, జనవరి 7(ఆంధ్రజ్యోతి): సింగరేణి ఉద్యోగులకు సొంతింటి పథకం అమలు చేసే వరకు పోరాటం చేస్తామని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజా రెడ్డి అన్నారు. ఎస్ఆర్‌పీ 3లో మంగళవారం నిర్వహించిన గేట్ మీటింగ్‌లో మాట్లాడారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలకు చిత్తశుద్ధి ఉంటే సమస్యలు పరిష్కరించానలి కోరారు. కార్యక్రమంలో శ్రీరాంపూర్, మందమ ర్రి, ఆర్‌జీ-1 బ్రాంచ్ అధ్యక్షులు గుల్ల బాలాజీ, వెంకటస్వామి, రాజమౌళి పాల్గొన్నారు.

సింగరేణి క్యాలెండర్ ఆవిష్కరణ

శ్రీరాంపూర్, జనవరి 7(ఆంధ్రజ్యోతి): సింగరేణి సంస్థ ఏడాది కాలంలో సాధించిన ప్రగతిని ప్రతిబింబించేలా రూపొందించిన క్యాలెండర్‌ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంగళవారం హైదరాబాద్‌లోని ప్రజాభవ న్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో సింగరేణి జీఎం(కో-ఆర్డినేషన్), చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ ఎస్‌డీఎం సుభాని, ఇతర అధికారులు పాల్గొన్నారు.

● సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం క్యాలెండర్‌ను హైదరా బాద్‌లోని పోచారం మున్సిపల్ చైర్మన్ కొండల్‌రెడ్డి ఆవిష్కరించారు. సంఘం ఉప ప్రధాన కార్యదర్శి వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

క్యాలెండర్ల విడుదల

కన్నెపల్లి, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): కన్నెపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం పీఆర్‌టీయూటీఎస్ క్యాలెండర్లను, డైరీని ఎంపీడీవో శంకరయ్య, ఎంఈవో రాము, పీఆర్‌టీయూటీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాసపల్లి రవిలు విడుదల చేశారు. ప్రధానోపాధ్యాయులు రమేష్, శ్రీనివాస్, నాయకులు నాగేశ్వర్ రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భీమిని, (ఆంధ్రజ్యోతి): మండలంలోని తపస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను తపస్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం మండల విద్యాధికారి కృష్ణమూర్తి ఆవిష్కరించారు. జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీధర్, ప్రధా నోపాధ్యాయుడు వెంకటస్వామి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ నిలిపివేయాలి

మందమర్రిరూరల్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): మందమర్రి మండలంలో బుధవారం చేపట్టే డబుల్‌బెడ్‌రూం ఇండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిలిపివేయాలని ఆదివాసీ నాయకపోడ్ సేవా సంఘం నాయకులు మంగళవారం తహసీల్దార్ సతీష్‌కుమార్‌కు వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ మందమర్రి మండలం 1/70 చట్టం పరిధిలో ఉన్నందున ముందుగా గిరిజనులకే డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలని కోరారు. లౌడం రాజ్‌కుమార్, భార్గవ్, లక్ష్మణ్, శ్రీనివాస్, రాజేష్, పృధ్వీరాజ్, భీమ్‌సేన్ పాల్గొన్నారు.

ఈ నెల 10న ప్రజావేదిక

కాసిపేట, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఈ నెల 10న 14వ విడత ప్రజావేదిక నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సత్యనారాయణసింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈజీఎస్‌లో 2023 ఏప్రిల్ 1 నుంచి 31-3-2024 వరకు నిర్వహించిన 241 పనులపై జనవరి 2 నుంచి సామా జిక తనిఖీ బృందం గ్రామాల్లో పర్యటిం చిందన్నారు. 9వ తేదీ వరకు కొనసాగే బృందం పర్యటన అనంతరం ప్రజావే దిక ఉంటుందన్నారు. ప్రజాప్రతినిధులు, కూలీలు హాజరు కావాలన్నారు.

ఆపదలో ఉన్న వారికి అండగా

'మన వంతు సహాయం'

- సామాజిక సేవలో పాల్గొంటున్న సోషల్‌మీడియా గ్రూపు సభ్యులు
- కరోనా కష్టకాలంలో గ్రామాలను దత్తత తీసుకున్న యువకులు
- దహన సంస్కారాలు నిర్వహించిన సభ్యులు
- వివాహాలు, అనారోగ్య బాధితులకు ఆర్థికసాయం



రేగులగూడెంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న మన వంతు సహాయం సోషల్ మీడియా గ్రూపు సభ్యులు

కాసిపేట, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): నిరక్షరాస్యత నిర్మూలన, అనారోగ్యాల బారిన పడిన పేద, సామాన్య కుటుంబాలకు మేమున్నామని భరోసా కల్పించేందుకు మన వంతు సహాయం సోషల్ మీడియా గ్రూపు కృషి చేస్తోంది. జిల్లాలో ఎవరికి ఏ ఆపద వచ్చినా సోషల్ గ్రూపు మీడియా తలుపు తడితే బాధిత కుటుంబాల


మంచిర్యాల ఆసుపత్రిలో దండేపల్లికి చెందిన చిన్నారి ఆపరేషన్‌కు ఆర్థిక సహాయం

వద్దకు వెళ్లి తక్షణ సహాయం అందిస్తున్నారు. 2020లో 10 మంది సభ్యులతో ఏర్పడిన ఈ గ్రూపులో ఇప్పుడు 300మందికి పైగా సభ్యులున్నారు. రెండేండ్ల కరోనా కష్టకాలంలో మండలంలోని రేగులగూడెంలో కరోనా విజృంభించింది. ప్రభుత్వం ఈ గ్రామంలో లాక్‌డౌన్ ప్రకటించింది. అప్పటికే ఇద్దరు కరోనాతో మృతిచెందారు. భయాందోళనలకు గురవుతున్న ప్రజలకు నెల రోజులకు సరిపడ నిత్యావసర సరుకులను ఉచితంగా అందజేశారు. కరోనా బారిన పడి మృతిచెందితే కుటుంబీకులే పట్టించుకోని భయానక పరిస్థితుల్లో సంస్థ సభ్యులే దహన సంస్కారాలను నిర్వహించారు. ఆ యేడాది జిల్లా అధికారులు ఉత్తమ కరోనా వారియర్స్‌గా గుర్తించి ప్రశంసా పత్రాన్ని అందించారు.

● మన వంతు సహాయం గ్రూపు ఏర్పడింది ఇలా...

మండలంలోని ముత్యంపల్లికి చెందిన పశువుల కాపరి పొలవేని గట్టయ్యది నిరుపేద కుటుంబం. కూతురు పెళ్లి చేసేందుకు ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులు పడుతుండగా స్థానిక యువకుడు బోయిని తిరుపతియాదవ్‌ను సంప్రదించి ఆర్థిక సహాయం చేయాలని కోరాడు. ఒక్కన్నే సహాయం చేస్తే కొంత వరకే సహాయం అందుతుందని మిత్రుల నుంచి సహాయం కోరాడు. మిత్రులంతా కలిసి ఇంకొంత మందిని సహాయం అడుగుతామని మన వంతు సహాయం సోషల్ మీడియా గ్రూపును ఏర్పాటు చేసి సహాయం కోరాడు. దీనికి మంచి స్పందన లభించింది. సుమారు రూ.80 వేలు జమ కావడంతో వివాహాన్ని ఘనంగా జరిపించారు. మిత్రుల నుంచి వచ్చిన సహాయం ఎంతో ఉత్సాహాన్ని ఇవ్వడంతో గ్రూపు ద్వారా సామాజిక కార్యక్రమాలను విస్తరించారు.

● వేడుక ఏదైనా వేదిక ఒక్కటే...

మన వంతు సహాయం గ్రూపు సభ్యుల్లో వేడుక ఏదైనా వేదికమాత్రం సామాజికసేవలో భాగస్వామ్యమవుతారు. పుట్టిన, పెళ్లిరోజు, సంప్రదాయ పండుగల సందర్భంగా ఒక మారుమూల గ్రామాన్ని దత్తత తీసుకుని అక్కడ వేడుకలు నిర్వహిస్తుంటారు. గ్రామంలోని నిరుపేద కుటుంబాలను గుర్తించి సహాయం చేస్తుంటారు. అనాథ శరణాలయాల్లో గిరిజన గూడాల్లో అక్షరాస్యత పెంచేందుకు పలకలు, పుస్తకాలు, బ్యాగులు అందజేస్తున్నారు.


గిరిజనులకు దుప్పట్లు అందజేత..

● కొనసాగుతున్న సేవా కార్యక్రమాలు

ఆపదలో ఉన్న వారి కోసం రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నారు. గ్రూపులో ఉన్నవారు ఒక్కో సభ్యుడు 19 సార్లు రక్తదానం చేశారు. పేదింటి ఆడపిల్లల వివాహాలు చేయడం, అనారోగ్యం బారిన పడిన కుటుంబాలకు వైద్య పరీక్షలకు ఆర్థిక సహాయం, గిరిజన గూడాల్లో చలి కాలంలో దుప్పట్లు, రగ్గులు పంపిణీ, వర్షాకాలంలో జ్వరాల బారిన పడే గ్రామాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నారు.

విద్య, వైద్యం అందుబాటులోకి తేవడమే లక్ష్యం



నాణ్యమైన విద్య, వైద్యం అందరికి అందుబాటులోకి వచ్చే విధంగా సంస్థ ద్వారా కృషి చేస్తున్నాం. నిరుపేద కుటుంబాల్లో ఎవరికైనా ఆపద వచ్చి తమ సంస్థను సంప్రదిస్తే అన్ని విధాలుగా సహాయం చేస్తున్నాం. నేటి యువత చెడు వ్యస నాలకు దూరంగా ఉండేందుకు అవగాహన కార్యక్ర మాలను నిర్వహిస్తున్నాం. ప్రతీ ఒక్కరు కష్టాల్లో ఉన్న వారికి సహాయం చేయాలి. సేవాభావంతో ప్రతీ ఒక్కరు ఉండాలి. ప్రభుత్వ రంగ సంస్థలతో కలిసి సంస్థ సేవలను మరింత విస్తరిస్తాం.

- బోయిని తిరుపతి యాదవ్, మన వంతు సహాయం సోషల్ మీడియా గ్రూపు వ్యవస్థాపకుడు

లక్ష్యం దిశగా ధాన్యం కొనుగోళ్లు...

(5వ పేజీ తరువాయి)

తుది దశకు చేరుకుంది. జిల్లాలో 1,60,605 ఎకరాల్లో వరి సాగు చేయగా ఈ సీజన్‌లో 3,68,140 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేశారు. అందులో ప్రైవేటులో అమ్మకాలు, పంట నష్టాలు పోను కనీసం 2 లక్షల మెట్రిక్ టన్నుల వరకు ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించాల్సి ఉంటుందనే అభిప్రాయానికి వచ్చారు. జిల్లాలో 326 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా, ధాన్యం రాబడి అంచనాను బట్టి 319 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. వాటి ద్వారా ఇప్పటి వరకు 90వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు. 259 కేంద్రాల పరిధిలో కొనుగోళ్లు పూర్తి కావడంతో ఆయా సెంటర్లను అధికారులు మూసివేశారు.

ఆరు గ్యారంటీలు అమలు చేయాలి


బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

జైపూర్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని చెన్నూరు నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకుడు రాజారమేష్ పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మండలంలో చేపట్టిన బైక్ ర్యాలీలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నలకు ఎకరానికి రూ.15,500 బాకీ పడిన విషయాన్ని ప్రతీ గ్రామంలో కరపత్రాలు అంటిస్తూ వివరిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత వాగ్ధానాలతో గెలిచిందన్నారు.

బీమా చెక్కు అందజేత

లక్షెట్టిపేట రూరల్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): ముత్యంపేట గ్రామానికి చెందిన రత్నంఅశోక్ దొనబండ పెట్రోల్‌బంక్ సమీపంలో నవంబరు 18న రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. బాధితుడు పోస్టల్ శాఖలో ప్రమాద బీమా పాలసీ తీసుకొని ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం దరఖాస్తు చేసుకోగా మంజూరైన లక్ష రూపాయల చెక్కును మంగళవారం గుల్లకోటలో జిల్లా అసిస్టెంట్ సూపరింటెండెంట్ రాథోడ్ రామారావు అందజేశారు. ఆయన మాట్లాడుతూ కేవలం రూ.520 చెల్లించి ప్రమాద బీమా చేయించుకోవాలన్నారు. సీనియర్ మేనేజర్ వెంకటస్వామి, ఐపీపీబి మేనేజర్ స్వామి, బీపీఎం తిరుపతిరెడ్డి, ఎస్‌పీఎం సుప్రియ ఉన్నారు.

ఆరోగ్యంపై కళాబృందాల ప్రచారం

మందమర్రిటౌన్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): మార్కెట్ సెంటర్‌లో మంగళవారం జాతీయ ఆరోగ్య మిషన్ వైద్య బృందాలు ఆరోగ్యంపై ప్రచారం నిర్వహించాయి. కళాకారులు వారి పాటలతో ఆరోగ్య సూత్రాలను వివరించారు. చెడు వ్యసనాల వల్ల కలిగే నష్టాలను వివరించారు. డాక్టర్ రమేష్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 40 గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించామని తెలిపారు. హెచ్‌ఎంపీవీ వైరస్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, ముఖానికి మాస్కులను ధరించాలని సూచించారు. వెంకటేశ్వర్లు,వెంకటసాయి, కళాకారులు పాల్గొన్నారు.

అడవిలోకి జింకలను వదిలిన అధికారులు

హాజీపూర్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): పాత మంచిర్యాల సెక్షన్ పరిధిలోని క్వారీ జంగల్ సఫారీ రోడ్డులో మంగళవారం అటవీ అధికారులు జింకలను వదిలిపెట్టారు. కరీంనగర్ డీర్ పార్కు నుంచి 14 జింకలను తీసుకువచ్చి ఇక్కడ వదిలారు. అటవీ అధికారులు పాల్గొన్నారు.

ప్రచార రథాలు ప్రారంభం


ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న జిల్లా రవాణా శాఖ అధికారి సంతోష్‌కుమార్

హాజీపూర్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులతో ప్రచారం చేయడానికి రెండు ప్రచార రథాలను మంగళవారం వేంపల్లిలోని రవాణా శాఖ కార్యాలయంలో జిల్లా రవాణా శాఖ అధికారి సంతోష్‌కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 31 వరకు ప్రచార రథాల్లో కళాకారుల బృందం పర్యటిస్తూ రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తుందన్నారు. వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సూచించారు. సాంస్కృతిక కళాకారులు, సిబ్బంది పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో సత్తాచాటాలి

కాసిపేట, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటేందుకు నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని బీజేపీ జిల్లా కన్వీనర్ ఎనగందుల కృష్ణమూర్తి అన్నారు. మంగళవారం మండలంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ఎన్నికల్లో గెలుపునకు సభ్యత్వ నమోదు కీలకంగా ఉంటుందని, బూత్ స్థాయిలో పెద్ద సంఖ్యలో సభ్యత్వ నమోదు చేపట్టాలన్నారు. ఎన్నికల అధకారి మోటపలుకుల గురువయ్య, మండల ఇన్‌చార్జి కేశవరెడ్డి, మండల అధ్యక్షుడు సంపత్‌కుమార్, సంతోష్, బాలరాజు, శంకర్ పాల్గొన్నారు.

ఉత్తమ పాఠశాల అవార్డు అందుకున్న కిష్టాపూర్



అవార్డు అందుకుంటున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు

జన్నారం, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): కిష్టాపూర్‌లో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ఉత్తమ బోధనలో అవార్డు అందుకుంది. రాష్ట్ర ప్రభుత్వం, హెచ్‌వైబీఐజెడ్ టీవీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌లో అవార్డులను అందజేసింది. రాష్ట్ర విద్యా పరిశోధన సంస్థ డైరెక్టర్ రాధారెడ్డి, పాఠశాల విద్యాశాఖ అదనపు డైరెక్టర్ వెంకట నర్సమ్మ, టీవీ డైరెక్టర్ రాజగోపాల్ చేతుల మీదుగా ఎడ్యుకేషనల్ ఎక్సలెంట్ అవార్డును ప్రధానోపాధ్యాయురాలు గుండ రాజన్న, ఉపాధ్యాయులు దాముక కమలాకర్, జాడి మురళి అందుకున్నారు. డీఈవో యాదయ్య, విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్లు చౌదరి, సత్యనారాయణమూర్తి, శ్రీనివాసరావు, రాజ్‌కుమార్, యశోదరలు అభినందించారు.

చైనా మాంజాతో గాలిపటాలు ఎగరివేయడం నిషేధం

కాసిపేట, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): చైనా మాంజాను ప్రభుత్వం నిషేధించిందని డిప్యూటీ ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ ప్రవీణ్ నాయక్ అన్నారు. మంగళవారం ముత్యంపల్లి జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాల, తెలంగాణ మోడల్ స్కూల్‌లోని విద్యార్థులకు చైనామాంజా వాడవద్దని అవగాహన కల్పించారు. విద్యార్థులు గాలిపటాలు ఎగురవేసే సమయంలో కాటన్ దారాలను మాత్రమే వాడాలన్నారు. పక్షులు, మనుషుల ప్రాణాలకు ప్రమాదం ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం 2016 పర్యావరణ చట్టాన్ని అనుసరించి చైనామాంజను నిషేధించిందన్నారు. చైనా మాంజను తయారు చేసినా, నిల్వ ఉంచినా, గాలి పటాలను ఎగురవేసినా 7 సంవత్సరాల జైలు శిక్షతోపాటు రూ.10 వేల నుంచి లక్ష వరకు జరిమానా ఉంటుందన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలుంటాయన్నారు. ఎఫ్‌బీవో శ్రీదర్, ఉపాధ్యాయులు నాగమల్లయ్య, పుష్పలత, శాంకరి, జ్యోతి, తిరుపతి, చంద్రశేఖర్ రెడ్డి, మాధవిలత, కృష్ణ గోపాల్ పాల్గొన్నారు.

బాక్సింగ్‌లో ప్రతిభ కనబరిస్తే మంచి భవిష్యత్



బాక్సింగ్ క్రీడాకారుడిని సన్మానిస్తున్న అసోసియేషన్ నాయకులు

నస్పూర్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): బాక్సింగ్‌లో ప్రతిభకరిస్తే మంచి భవిష్యత్ ఉంటుందని, జిల్లాలో మూడు చోట్ల కోచింగ్ క్యాంపులు ఏర్పాటు చేసినట్లు బాక్సింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పాదం రవీందర్ అన్నారు. నస్పూర్ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం అసోసియేషన్ జిల్లా చైర్మన్ నిట్టూరి షైసూర్, కార్యదర్శి బొయిని రాజ్‌కుమార్‌లతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తాము నిర్వహించిన క్యాంప్‌లో శిక్షణ పొందిన బసాని ఆదర్శ్ ఇటీవల స్పోర్ట్స్ కోటాలో పోలీస్ ఉద్యోగం సాధించినట్లు తెలిపారు. కృషి పట్టుదల, క్రమశిక్షణతో నైపుణ్యాన్ని ప్రదర్శించి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణించారన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించ డానికి మంచిర్యాల, నస్పూర్, మందమర్రి ప్రాంతాల్లో శిక్షణ శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం స్పోర్ట్స్ కోటాలో పోలీస్ ఉద్యోగాన్ని సాధించిన ఆదర్శ్‌ని సన్మానించారు. కోచ్‌లు జగత్ సాయి, సందీప్, శ్రీకాంత్, అశోక్, బాక్సర్లు గణేష్, జశ్వంత్, ప్రశాంత్ పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం

మందమర్రిటౌన్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని వెంకటేశ్వర టెంపుల్ ఏరియాకు చెందిన దాసరి శ్రావణ్‌కుమార్ ఇటీవల హైద్రాబాద్‌లో బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జాతీయ అవార్డును అందుకున్నారు. మంగళవారం శ్రావణ్‌కుమార్‌ను ఆది జాంబవ సంఘం నాయకులు సన్మానించారు. అధ్యక్షుడు కంబాల రాజనర్సు, నాయకులు శ్రీను, శంకర్, రాజనర్సువెంకటి, తిరుపతి, వెంకటి, లక్ష్మణ్, రాజన్న, సురేష్, శ్రీనివాస్, పోచం, స్వామి తదితరులు పాల్గొన్నారు.

సీపీని కలిసిన కళాకారుడు

సింగరేణి రిటైర్డు కార్మికుడు, జాతీయ కళాకారుడు గురువయ్య మంగళవారం కమిషనరేట్‌లో పోలీస్ కమిషనర్ శ్రీనివాస్‌ను మంగళవారం కలిశారు. బుల్‌బుల్ సితార వాయిద్యంలో గురువయ్య పొందిన డాక్టరేట్ పట్టాను కమిషనర్‌కు అందజేశారు. అనంతరం సీపీ శ్రీనివాస్‌ను గురువయ్య సన్మానించారు అలాగే మంచిర్యాల డీసీపీ భాస్కర్‌ను కలిసి పూల మొక్కను అందజేశారు.

మీడియాపై చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి

మంచిర్యాల క్రైం, జనవరి 7(ఆంధ్రజ్యోతి): మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు మీడియాపై చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టీయూడబ్ల్యూజే ఐజేయూ) జిల్లా కమిటీ ఒక ప్రకటనలో డిమాండ్ చేసింది. ఈనెల 6న ఐబీ వద్ద మీడియా సమావేశంలో తాను తలుచుకుంటే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సగం పత్రికలను, టీవీ చానెల్లను మూసివేయిస్తానని హెచ్చరించే ధోరణితో వ్యాఖ్యానించడాన్ని సంఘం ఖండిస్తోంది. ఆయన చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని, లేనియెడల ఆందోళన చేపడుతామని ప్రకటించింది.

క్రీడా సామగ్రి అందజేత

తాండూర్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): దివంగత తోడె వంశీకృష్ణరెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి భాస్కర్‌గౌడ్ రేచిని గ్రామంలోని క్రీడాకారులకు క్రీడా సామగ్రిని అందజేశారు. ఆయన మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. నాయకులు వెంకాగౌడ్, శ్రీకాంత్, షేక్ హైమద్, రమేష్, శ్రీనివాస్, కృష్ణ, లస్మక్క, పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించాలి

హాజీపూర్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): నర్సరీల్లోని మొక్కలను సంరక్షించాలని డీఆర్‌డీవో కిషన్ పేర్కొన్నారు. మంగళవారం వేంపల్లి, ముల్కల్ల గ్రామాల్లోని నర్సరీలను పరిశీలించారు. అనంతరం ఇంకుడుగుంతల నిర్మాణాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ నర్సరీల్లోని మొక్కలను సంరక్షించేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇంకుడు గుంతలను త్వరగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఎంపీవో ఉమర్‌షరీఫ్, ఏపీవో మల్లయ్య, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, ప్రతిభ తదితరులు పాల్గొన్నారు.

మాస్టర్ అథ్లెటిక్స్‌లో సత్తాచాటిన క్రీడాకారులు


సమ్మయ్యను అభినందిస్తున్న పోలీసు అధికారులు, తిరుపతిని సన్మానిస్తున్న అధ్యాపకులు

బెల్లంపల్లి, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): హైద్రాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో ఈ నెల 4 నుంచి 6 వరకు జరిగిన 11వ తెలంగాణ స్టేట్ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో హెడ్‌కానిస్టేబుల్ పూదరి సమ్మయ్య ప్రతిభ కనబర్చి బంగారు, రజిత పతకాలు సాధించాడు. 50 సంవత్సరాల విభాగం హైమరీ త్రోలో ప్రథమ, డిస్కస్‌త్రోలో తృతీయ బహుమతులు సాధించారు. సమ్మయ్యను కమిషన రేట్ అడ్మిన్ కార్యాలయంలో అధికారులు అభినందించి రివార్డు అందజేశారు. రామగుండం కమిషనరేట్ అడ్మిన్ ఏసీపీ రాజు, ఏఆర్ ఏసీపీ సుందర్‌రావు, ఎంటీఓ సంపత్‌కుమార్, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, రూరల్ సీఐ సయ్యద్ అఫ్జలుద్దీన్, ఎస్ఐ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

లక్షెట్టిపేట, (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకుడిగా పని చేస్తున్న దర్శనాల తిరుపతి రాష్ట్రస్థాయి పరుగు పందెం పోటీలో బంగారు పతకం సాధించారు. 45, 50 సంవత్సరాల వయస్సు విభాగం 500మీటర్ల పరుగు పందెంలో ప్రథమ, రిలే 400మీటర్లలో ద్వితీయ, 5కిలోమీటర్లలో తృతీ య, 10 కిలోమీటర్ల పరుగు పందెంలో నాల్గవ స్థానంలో గెలుపొందాడు. వచ్చే నెలలో కేరళ రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి పరు గుపందెం పోటీలకు ఎంపికయ్యారు. తిరుపతిని మంగళవారం అధ్యాపకులు సన్మానించారు. ప్రిన్సిపాల్ లక్ష్మణ్‌రావు సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది

నెన్నెల, జనవరి 7(ఆంధ్రజ్యోతి) : క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని బెల్లంపల్లి రూరల్ సీఐ సయ్యద్ అఫ్జలుద్దీన్ అన్నారు. యూత్ ఆధ్వర్యంలో చిత్తాపూర్‌లో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఎస్సై ప్రసాద్‌తో కలిసి మంగళవారం ప్రారంభించారు. సీఐ మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారుల ప్రతిభ చాటేందుకు ఇలాంటి టోర్నమెంట్లు దోహదపడతాయన్నారు. జయాపజయాలను క్రీడా స్ఫూర్తితో స్వీకరించాలన్నారు. గ్రామీణ క్రీడాకారులను పోలీసు శాఖ ప్రోత్సహిస్తుందన్నారు. మారుమూల గ్రామంలో జిల్లా స్థాయి టోర్నమెంట్ నిర్వహిస్తున్న యువకులను అభినందించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 44 జట్లు ఈ టోర్నమెంట్‌లో పాల్గొంటున్నాయి.

రేపు వాహనాల వేలం

మంచిర్యాల క్రైం, జనవరి 7(ఆంధ్రజ్యోతి) : ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వివిధ కేసుల్లో పట్టుబడి సీజ్ చేసిన వాహనాలకు ఈ నెల 9న వేలం వేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ గురువయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో ఈ వాహనాల వేలం ఉంటుందని, ఆసక్తి గలవారు ఉదయం 10 గంటలకు హాజరు కావాలని తెలిపారు. ఎక్సైజ్ స్టేషన్‌లో సంప్రదించాలని తెలిపారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి

కోటపల్లి, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): ఇటీవల అడవి కుక్కల దాడిలో 55 మేకలు మృతిచెందిన ఘటనలో మేకల యజమాని ముల్కల్ల వెంకటేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ అన్నారు. మంగళవారం బామండ్లపల్లిలో బాధిత కుటుంబాన్ని ఆయన పరామర్శించారు.

నూతన మండలాన్ని ఏర్పాటు చేయాలి

నెన్నెల, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): ఆవడం కేంద్రంగా నూతన మండలాన్ని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే గడ్డం వినోద్‌కు మంగళవారం హైదరాబాద్‌లో వినతిపత్రం అందజేశారు. ప్రస్తుత మండల కేంద్రం నెన్నెల దూరంగా ఉండడంతో ఇబ్బందులు ఎదుర్కొటున్నామని చెప్పారు. ఆవడం కేంద్రంగా మండలం ఏర్పాటుచేస్తే 9 పంచాయతీలకు అనువుగా ఉంటుందన్నారు. ఉయ్యాల మల్లిక, దుర్గం రవీందర్, జలీల్ అహ్మద్, తిరపతి, జలంపల్లి భీష్మయ్య, దేవేందర్ ఎమ్మెల్యేను కలిశారు.



సింగరేణి రిటైర్డ్ కార్మికుల ఆందోళన

క్వార్టర్లకు విద్యుత్ సరఫరా తొలగిస్తున్న అధికారులు



విద్యుత్ కనెక్షన్లను తొలగించి ట్రాన్స్‌ఫార్మర్లను తీసుకెళ్తున్న సిబ్బంది

బెల్లంపల్లి, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): బెల్లంపల్లి పట్టణంలోని సింగరేణి రిటైర్డు కార్మికులు సింగరేణి క్వార్టర్లలో విద్యుత్ పునరుద్ధరించాలని మంగళవారం ఆందోళన చేపట్టారు. రెండు రోజుల నుంచి పట్టణంలోని వివిధ వార్డుల్లో సింగరేణి యాజమాన్యం క్వార్టర్లకు విద్యుత్ కనెక్షన్‌ను తొలగిస్తోంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సింగరేణి యాజమాన్యం దాదాపు 4 వేలకు పైగా క్వార్టర్లను ప్రభుత్వానికి అప్పగించింది. దీంతో ప్రభుత్వం ఎన్నో ఏండ్లు నివాసముంటున్న కార్మికులకు ఇండ్ల పట్టాలను అందించింది. అప్పటి నుంచి సింగరేణి సంస్థ క్వార్టర్లకు విద్యుత్ సరఫరా చేస్తోంది. సింగరేణి కనెక్షన్లను తొలగిస్తామని కార్మికులకు నెల రోజుల గడువు ఇచ్చింది. కొన్ని క్వార్టర్లలో ప్రభుత్వ విద్యుత్ కనెక్షన్ ఉండగా మరి కొన్ని క్వార్టర్లలో సింగరేణి విద్యుత్ మీదనే ఆధారపడి కుటుంబాలు జీవిస్తున్నాయి. టేకులబస్తి, కన్నాలబస్తితో పాటు వివిధ వార్డుల్లో సింగరేణి, ఎలక్ట్రిషియన్ అధికారులు తిరుగుతూ రిటైర్డు కార్మికుల క్వార్టర్లలో విద్యుత్ కనెక్షన్‌ను తొలగిస్తున్నారు. దీంతో అంబేద్కర్ చౌరస్తా వద్ద కార్మికులు ఆందోళన చేపట్టారు. కార్మికులు మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా నివాసం ఉంటున్న క్వార్టర్లలో సింగరేణి యాజమాన్యం విద్యుత్ నిలిపివేయడం సరికాదన్నారు. ప్రభుత్వం ప్రతీ ఇంటికి 200 యూనిట్లు విద్యుత్ అందిస్తుందని, అలాగే సింగరేణి యాజమాన్యం అందించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే యాజమాన్యంతో మాట్లాడి విద్యుత్‌ను పునరుద్ధరించకుంటే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.



అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆందోళన చేస్తున్న రిటైర్డు సింగరేణి కార్మికులు

లక్ష్యం చేరని సన్నరకం ధాన్యం

సబావత్ మోతీలాల్, జిల్లా అదనపు కలెక్టర్



ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఆంధ్రజ్యోతి: జిల్లాలో సన్నరకం ధాన్యం లక్ష్యం నెరవేరినట్లు లేదు...?

అదనపు కలెక్టర్: జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యంలో దొడ్డు రకమే అధికంగా ఉంది. ప్రభు త్వం సూచించిన మేరకు రైతులు సన్న రకాలను పండించినప్పటికీ ప్రైవేటు మార్కెట్‌లో విక్రయించేందుకే మొగ్గు చూపారు.

ఆంధ్రజ్యోతి: సన్నరకాలకు ప్రభుత్వం రూ.500 బోనస్ ప్రకటించినా ప్రైవేటును ఎందుకు ఆశ్రయించారు?

అదనపు కలెక్టర్: ప్రభుత్వం సన్నరకాలకు ప్రకటించిన బోనస్ రైతులను ఆకర్షించింది. అయితే బోనస్‌తోపాటు మద్దతు ధర ప్రైవేట్‌లో లభించడంతో రైతులు అటు వైపు మొగ్గు చూపినట్లు తెలుస్తోంది.

ఆంధ్రజ్యోతి: జిల్లాలో ఇప్పటి వరకు ఎంత సన్నరకం ధాన్యం సేకరించారు..?

అదనపు కలెక్టర్: వానాకాలం సీజన్‌కు సంబంధించి జిల్లా వ్యాప్తంగా 319 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశాం. వాటి ద్వారా ఇప్పటి వరకు 34,526 మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం కొనుగోలు చేశాం. వరికోతలు చివరి దశలో ఉన్నందున ఇంకా కొంత సన్న రకం వచ్చే అవకా శాలు ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి: సన్నరకం ధాన్యం సేకరణ లక్ష్యం తగ్గడానికి కారణం ఏమై ఉంటుందని భావిస్తున్నారు...?

అదనపు కలెక్టర్: సన్నరకాలు 1.5 లక్షల మెట్రిక్ టన్నులు వస్తుందని అంచనా వేశాం. అయితే లక్ష్యానికి తగ్గట్లు కొనుగోళ్లు జరగలేదు. దీనికి కారణంగా తేమలో తేడాలు ఉండటం. అలాగే తాలు, తప్ప విషయంలో ప్రైవేటు మార్కెట్‌లో కొంత వెసులుబాటు కల్పించారు. కొనుగోలు కేంద్రాల్లో క్లీన్‌గా ఉన్న ధాన్యాన్నే సేకరించాం. ఇది కూడా ఒక కారణం కావచ్చు. ప్రైవేటు వ్యాపారులు నేరుగా పంట వద్దకే వెళ్లి కొనుగోలు చేయడం వల్ల కొనుగోలు కేంద్రాలకు తరలించాల్సి రావడం, ఇతర నాణ్యతా ప్రమాణాల పట్ల వెసులుబాటు ఉండటంతో ప్రైవేటును ఆశ్రయించినట్లు తెలుస్తోంది.

లక్ష్యం దిశగా ధాన్యం కొనుగోళ్లు



మంచిర్యాల, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు లక్ష్యం దిశగా పయనిస్తున్నాయి. ఇప్పటి వరకు లక్ష్యంలో మూడు వంతుల ధాన్యం కొనుగోళ్లు జరుగగా, మరో 30వేల టన్నుల వరకు వచ్చే అవకాశం ఉన్నట్లు అధికారులు భావిస్తున్నారు. జిల్లాలో సహకార సంఘాలు, స్వయం సహాయక సంఘాలు, డీసీఎంఎస్ ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. పెరిగిన చలి, విపరీతమైన మంచు కారణంగా ధాన్యాన్ని రైతులు మళ్లీ మళ్లీ ఆరబోయాల్సి రావడంతో కొనుగోళ్లలో కొంత ఆలస్యం జరిగింది. రైతులు తెస్తున్న ధాన్యంలో తేమ 17 నుంచి 24 శాతం వరకు ఉండగా, 14 నుంచి 17 శాతం లోపే ఉండాలని కొనుగోలు కేంద్రాల సిబ్బంది చెబుతున్నారు. దాంతో రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన కల్లాల్లోనే ధాన్యం ఆరబోస్తున్నారు. మరోవైపు కొనుగోలు కేంద్రాల నిబంధనలు కఠినంగా ఉండటంతో కొందరు రైతులు ప్రైవేటు మార్కెట్‌ను ఆశ్రయించి విక్రయాలు జరిపారు.

- 259 కేంద్రాల్లో పూర్తయిన సేకరణ
- జిల్లాలో సేకరించింది 90వేల మెట్రిక్ టన్నులు
- మరో 30వేల టన్నులు వచ్చే అవకాశం
- రైతుల ఖాతాల్లో రూ.123.24 కోట్ల నగదు జమ

ప్రైవేటు వైపు మళ్లినా...

తేమ పేరుతో కొనుగోలు కేంద్రాల సిబ్బంది ధాన్యాన్ని తిప్పి పంపుతుండటం, వాతావరణ మార్పుల నేపథ్యంలో నష్టాల నుంచి గట్టేందుకు రైతులు ప్రైవేటు మార్కెట్ వైపు మొగ్గు చూపారు. అయినప్పటికీ ప్రభుత్వ లక్ష్యం మేరకు జిల్లాలో కొనుగోళ్లు జరిగాయి. ప్రైవేటు వ్యాపారులు తేమ శాతంలో వెసలుబాటు కల్పిస్తుండడం, ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరలకు కొంచెం అటుఇటుగా ప్రైవేటు లోనూ లభిస్తుండటంతో కొందరు రైతులు బయట మార్కెట్‌లో ధాన్యం విక్రయించారు.

బయట మార్కెట్‌లో తేమ 25 నుంచి 30 శాతంపైగా ఉండటంతో తూకాల్లో కలిసి వస్తుందని, తేమశాతం తగ్గేవరకు ఉంటే నష్టపోతా మన్న ఆలోచనతో రైతులు ప్రైవేటు వ్యాపారులకు విక్రయించినట్లు తెలుస్తోంది. సన్న ధాన్యానికి ప్రభుత్వం క్వింటాల్‌కు రూ.500 బోనస్ ప్రకటించింది. కొందరు రైతులు ప్రైవేటు మార్కెట్‌ను ఆశ్రయించినా కొన్ని కొనుగోలు కేంద్రాల్లో అధికారుల అంచనాను దాటి విక్రయాలు నమోదయ్యాయి.

రైతుల ఖాతాల్లో నగదు జమ..

ప్రభుత్వపరంగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించిన రైతులకు ఎప్పటికప్పుడు నగదు చెల్లింపులు జరిగాయి. జిల్లాలో ఏర్పాటు చేసిన 319 కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 90వేల మెట్రిక్ టన్నుల కొనుగోళ్లు పూర్తికాగా ధాన్యానికి సంబంధించి 9,667 మంది రైతులకు రూ.123.24 కోట్లను వారి ఖాతాల్లో జమ చేశారు. మిగిలిన నగదును త్వరలో పూర్తి చేయనున్నట్లు పౌరసరఫరాల శాఖ అధికారులు చెబుతున్నారు. జిల్లాలో వరి కోతలు దాదాపుగా చివరి దశకు చేరుకోగా కొనుగోలు కేంద్రాలకు వచ్చే సుమారు 30వేల మెట్రిక్ టన్నులను కూడా త్వరితగతిన కొనుగోలు చేసేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు.

తుది దశకు కొనుగోళ్లు....

వానాకాలం సీజన్‌కు సంబంధించి జిల్లాలో కొనుగోలు కేంద్రాలు దాదాపు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయడంతో ధాన్యం సేకరణ మిగతా 7వ పేజీలో



కరోనా మృతులకు దహన సంస్కారాలు నిర్వహిస్తున్న గ్రూపు సభ్యులు (ఫైల్)

ఆపదలో ఉన్నవారికి అండగా

‘మన వంతు సహాయం’

- సామాజిక సేవలో పాల్గొంటున్న సోషల్‌మీడియా గ్రూపు సభ్యులు
- కరోనా కష్టకాలంలో గ్రామాలను దత్తత తీసుకున్న యువకులు
- దహన సంస్కారాలు నిర్వహించిన సభ్యులు
- వివాహాలు, అనారోగ్య బాధితులకు ఆర్థికసాయం

7

పండుగ పూటా పస్తులేనా..?

- నాలుగు నెలలుగా అందని వేతనాలు
- ఇబ్బందుల్లో ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, మున్సిపాలిటీ కాంట్రాక్టు కార్మికులు

6



లక్సెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రి

ఇండస్ట్రియల్ హబ్ కోసం భూములను దౌర్జన్యంగా లాక్కొంటోంది



ముల్కల్లలోని రైతులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

హాజీపూర్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వేంపల్లి, ముల్కల్ల, పోచంపహాడ్ శివారులో ఇండస్ట్రియల్ హబ్ కోసం పేద రైతుల భూములను ప్రభుత్వం దౌర్జన్యంగా గుంజుకుంటుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. మంగళవారం ముల్కల్లలోని దళిత రైతులను కలిశారు. ఆయన మాటాడుతూ ముల్కల్ల, వేంపల్లి, పోచం పహాడ్‌లో ఇండస్ట్రియల్ పార్కు కోసం సుమారు 295 ఎకరాల భూమి సేకరణకు ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు అనుచరులు గ్రామాల్లోని దళిత రైతులను బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నోటీసులు, జీవోలు ఇవ్వకుండా ఎస్సీ, బీసీ సామాజిక వర్గాల ప్రజలు సాగు చేసుకుంటున్న భూములను గుంజుకుంటే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం రియల్ ఎస్టేట్ కంపెనీగా మారిందని, అప్పటి ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన భూములను ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం లాక్కుంటోందన్నారు. రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి దౌర్జన్యం ఎంత ఉందో, అంతకంటే పదిరెట్లు మంచిర్యాలలో ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు దౌర్జన్యం ఉందన్నారు. రాష్ట్రంలో ప్రతి ఇంట్లో కాంగ్రెస్‌ను ఎందుకు గెలిపించారని ప్రజలు బాధపడుతున్నారన్నారు. ఇండస్ట్రియల్ హబ్ కోసం కోసం ఇచ్చే భూముల్లో మార్కెట్ ధర సుమారు రూ.50 లక్షలు ఉంటుందని, ఎమ్మెల్యే సమావేశం పెట్టి భూముల ధరలను రూ.13 లక్షలుగా నిర్ణయించారని, ఏ ప్రాతిపదికన ఎకరానికి రూ.13 లక్షలు నిర్ణయించారో చెప్పాలన్నారు. రైతుల నుంచి భూములు తీసుకోవాలంటే వారికి మార్కెట్ ధర ప్రకారం చెల్లించాలన్నారు. ముల్కల్ల, వేంపల్లిలోని కాంగ్రెస్ నాయకులు సతీష్‌గౌడ్, సంజయ్‌రావులు ఈ భూములను లాక్కునేందుకు ముఖ్య పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు మాట్లాడుతూ తన హయాంలో వేంపల్లి, ముల్కల్ల గ్రామాల్లోని రైతులకు ఒక్కో కుటుంబానికి 20 గుంటల చొప్పున 45 మంది కి ఇప్పించానన్నారు. వీరు ఏండ్లుగా సాగు చేసుకుంటున్నారని, ప్రభుత్వం తక్కువ ధరకు భూమిని తీసుకుంటే ఆ కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. రైతులు, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం బీఆర్ఎస్ పోరాటాలు చేస్తుందన్నారు. బీఆర్ఎస్ నాయకులు విజిత్‌రావు, సందెల వెంకటేష్, రవీందర్‌రెడ్డి, అంకం నరేష్, వెంకటేశ్వర్‌రావు, మంచాల శ్రీనివాస్, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

ఇండస్ట్రియల్ హబ్‌తో

పారిశ్రామికంగా అభివృద్ధి

మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు

మంచిర్యాల క్రైం, జనవరి 7(ఆంధ్రజ్యోతి): వేంపల్లి గ్రామం ఇండస్ట్రియల్ హబ్‌గా మారడం వల్ల పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు అన్నారు. మంగళవారం పద్మనాయక ఫంక్షన్ హాలులో భూదాతలతో సమావేశమయ్యారు. భూములను ఇండస్ట్రియల్ హబ్ కోసం స్వచ్ఛందంగా ఇస్తున్నట్లు భూయజమానులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రేంసాగర్‌రావు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ భూములను ఇచ్చిన వారికి పరిహారం నెలలోపు పంపిణీ జరిగేలా చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు. ఎకరానికి పదమూడున్నర లక్షలు పరిహారంగా చెల్లిస్తామని తెలిపారు. పరిహారంతోపాటు దసరా నాటికి అన్ని సౌకర్యాలతో ఇల్లు నిర్మించి అప్పగిస్తానని చెప్పారు. పరిశ్రమల ఏర్పాటు తర్వాత భూనిర్వాసితుల కుటుంబాలకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. మధ్య దళారులను నమ్మి మోసపోవద్దని ఎల్లంపల్లి నిర్వాసితులకు ఇప్పటికి పరిహారం అందలేదని గుర్తు చేశారు. పారిశ్రామిక రంగం అభివృద్ధి విషయంలో ఎవరు అడ్డుపడిన సహించబోమని స్పష్టం చేశారు. విపక్షాలు అభివృద్ధిని అడ్డుకోవాలనే కుట్ర పన్నాయని ఆరోపించారు. బీజేపీ వ్యాపార పార్టీ అని, ఓట్ల కోసం మతం జపం చేస్తుందని, బీఆర్ఎస్ దుకాణం మూతపడిందని అన్నారు. బీఆరెస్ పదేళ్ల అధికారంలో ఉన్నా ప్రజలకు ఏమి చేయలేక పోయిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షే మానికి కృషి చేస్తోందన్నారు. ప్రజలకు మాట ఇచ్చానంటే ఎట్టిపరిస్థితుల్లో తప్పనని తప్పితే పదవికి రాజీనామా చేస్తానన్నారు. నాయకులు, కార్యకర్తలు, వేంపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయంపై దాడి హేయమైన చర్య

మంచిర్యాల కలెక్టరేట్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడాన్ని ఖండిస్తున్నామని బీజేపీ రాష్ట్ర నాయకులు తుల అంజనేయులు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ మూకలు దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో అల్లకల్లోలం పుట్టించేందుకు యత్నిస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలని చెప్పి ప్రజలను మోసం చేసిందన్నారు. రైతులకు రైతు భరోసా రూ.15 వేలు ఇవ్వకుండా అన్యాయం చేసిందన్నారు. దాడి చేసిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయం



చెన్నూరులో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి

కోటపల్లి, జనవరి 7 (ఆంధ్రజ్యోతి) : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయమని ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి అన్నారు. మంగళవారం మల్లంపేటలో పలు గ్రామాలకు సంబంధించి రూ.1.10 కోట్ల నిధులతో 10 సీసీ రోడ్లు, 12 డ్రైనేజీ నిర్మాణ పనులు, సెంట్రల్ లైటింగ్ పనులకు శంకుస్థాపన చేశారు. నక్కలపల్లి రహదారిలోని లోతొర్రె వద్ద రూ.15 లక్షలతో నిర్మించిన లోలెవెల్ వంతెనను కలెక్టర్ కుమార్‌దీపక్, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్‌కుమార్‌లతో కలిసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. అటవీ శాఖ అనుమతుల కోసం ఎంపీ వంశీకృష్ణతో కలిసి ఇటీవల కేంద్రమంత్రితో మాట్లాడామని, త్వరలోనే అనుమతులు వస్తాయని తెలిపారు. మల్లంపేటలో అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలు వేసి నివాళులర్పించారు. మాజీ జెడ్పీటీసీ పోటు రాంరెడ్డి, నాయకులు రాజమల్లగౌడ్, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

చెన్నూరు, (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలో రూ.20 లక్షలతో నిర్మించతలపెట్టిన అంబేద్కర్ కమ్యూనిటీ హాల్‌తోపాటు రూ. 1.30 లక్షల నిధులతో ప్రైమరీ హెల్త్ సెంటర్ భవనాలకు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో నేతకాని, ముదిరాజ్ భవన నిర్మాణాలకు త్వరలోనే నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభిస్తామని ఆయన తెలిపారు.

రికార్డులను పరిశీలించిన డీఎల్‌పీవో

భీమారం, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): భీమారం గ్రామపంచాయతీ రికార్డులను మంగళవారం జిల్లా లెవెల్ పంచాయతీ అధికారి ధర్మరాణి పరిశీలించారు. సిబ్బంది హాజరు పట్టిక, పంచాయతీ మినిట్స్‌లో పనులు జరిగే విధానం, ఆదాయ వ్యయాలు ప్రణాళిక వివరాలను పరిశీలించారు. అనంతరం గ్రామాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. డీఎల్‌పీవో మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, నర్సరీలో మొక్కలను సంరక్షించాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, సిబ్బంది శ్రీనివాస్, బన్సీలాల్ తదితరులు ఉన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

కన్నెపల్లి, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించాలని బీఆర్ఎస్ నాయకుడు ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం సాలిగాం, అయితనపల్లి గ్రామాలను సందర్శించారు. ప్రజలతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ సాలిగాం నుంచి నాయకునిపేట వరకు బీటీ రోడ్డు నిర్మించాలని, నల్లవాగు పైన బ్రిడ్జి నిర్మించి ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. సాలిగాంలో ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉందని, వేరేచోటకు మార్చాలన్నారు. యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు.

కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీల ధర్నా



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు

నస్పూర్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ కు రూ.26 వేల వేతనం చెల్లించాలని, సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కార్యాలయ ఏవో రాజేశ్వర్‌రావు, ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రావూఫ్‌ఖాన్‌లకు అందించారు. అంతకు ముందుగా ప్రధాన రహదారి నుంచి ర్యాలీగా కలెక్టరేట్‌కు చేరుకుని ధర్నా చేశారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు మాట్లాడుతూ పదోన్నతి పొందిన వారికి పెంచిన గౌరవ వేతనం 9 నెలల నుంచి పెండింగ్‌లో ఉందన్నారు. వాటిని తక్షణ మే చెల్లించాలని, రెగ్యులర్‌గా పెరిగిన వేతనం చెల్లించాలన్నారు. అంగన్‌వాడీ టీచర్స్, సూపర్‌వైజర్లకు పదోన్నతులు కల్పించాలన్నారు. మెనూ చార్జీలు పదేళ్ల నాటివి ఉన్నాయని, ప్రస్తుత ధరలకు అనుగుణంగా ఇవ్వాలన్నారు. గర్భిణి, బాలింతలకు రూ.20, చిన్నారులకు రూ. 15 పెంచాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఇంటి అద్దెలను గ్యాస్ బిల్లులు, ఆరోగ్య లక్ష్మి బిల్స్, స్టేషనరీ బిల్లులు ఇవ్వాలన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మన్, తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి తోకల సరస్వతి, జిల్లా కార్యదర్శి ఖలేందర్ అలీఖాన్, నాయకులు శంకరమ్మ, కుసుమ కుమారి, అరుణ, శారద, రేణుకదేవి, సమ్మక్క, విజయలక్ష్మి, పద్మ రాజమణి, పద్మావతి పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

కావలెను

★ మంచిర్యాల లోని మహేష్ గ్రాఫిక్స్‌లో పనిచేయుటకు అనుభవం గల "Photshop / Coroldraw" డిజైనర్స్ మరియు ఫ్లెక్స్ ప్రింటర్ ఆపరేటర్స్ వెంటనే కావలెను. సంప్ర : 99481 59999

AJK-218370

3+2 స్కీం కలదు

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.
పాఠకులు ఈ విషయాన్ని, ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవీటి

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనలకై సంప్రదించండి
మంచిర్యాల :- సెల్: 99854 11038
కాగజ్‌నగర్ :- సెల్ : 99854 08147